

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు


సోమవారం | 1 | డిసెంబర్ | 2025 | పేజీలు : 16


## ఆదివాసి సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టి పడేలా మేడారం ఏర్పాట్లు

### మంత్రి సీతక్క



తాడ్వాయి నవంబర్ 30మేజర్ న్యూస్ సూర్య : ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. కనుక ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలకు ఉట్టిపడేలా ఏర్పాట్లు చేయాలని గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ మిగతా 2లో..




# ఖర్చులకు పైసలెట్లా!

ఎన్నికల వ్యయంపై ఆశావహుల ఆందోళన

అప్పుల వేటలో కొందరు

ఆస్తులు అమ్మే యత్నాల్లో మరి కొందరు

డబ్బుల సర్దుబాటు కోసం పడరాని పాట్లు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 30, మేజర్ న్యూస్: గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ఉమ్మడి జిల్లాలో భారీగా ఖర్చు చేసేందుకు ఆశావహులు సైతం సిద్ధమయ్యారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో అప్పుల మిగతా 2లో..



7లో

## అన్నా నమస్తే.. తమ్ముడు బాగున్నావా !

ఓటు బ్యాంకు కోసం మొదలైన పలకరింపులు...

గ్రామాల్లో పంచాయితీ సందడి

అండగా ఉంటా సపోర్ట్ చేయాలంటూ అభ్యరుల విన్నపాలు

## గణపురం బస్టాండు నిర్వహణ అస్తవ్యస్తం

బస్టాండులోని మరుగుదొడ్లకు తాళాలు

పది రోజులుగా ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

పట్టించుకోని ఆర్టీసీ అధికారులు



2లో

## గ్రామాల్లో వేడెక్కిన రాజకీయాలు

దంతాలపల్లి మండలంలో 18 సర్పంచ్,166 వార్డు స్థానాలు



## మేడారం జాతర ట్రాఫిక్

నియంత్రణకు ముందస్తు ప్రణాళిక

గట్టమ్మ దేవాలయం వద్ద ట్రాఫిక్ నియంత్రణ కీలకం

ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటుకు

జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్ కసరత్తు

3లో



## బాలాజీ నగర్ తండా సర్పంచ్ గా మోహన్ లాల్ ఏకగ్రీవం

7లో



# గణపురం బస్టాండు నిర్వహణ అస్తవ్యస్తం

**బస్టాండులోని మరుగుదొడ్లకు తాళాలు**

**పది రోజులుగా ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు**

**పట్టించుకోని ఆర్టీసీ అధికారులు**



గణపురం రూరల్, నవంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: గణపురం బస్టాండు నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. పది రోజులుగా బస్టాండులోని మరుగుదొడ్లు మూతపడ్డ పట్టించుకునే వారే కరువయ్యారు. వివిధ ప్రాంతాల నుండి బస్టాండ్ కు వచ్చే మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పేరుకే మండల కేంద్రం కానీ ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్లు మూత్రశాలలు లేవు కేవలం బస్టాండ్ లో మాత్రమే మరుగుదొడ్లు మూత్రశాలలు ఉండడంతో స్థానికులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు కూడా బస్టాండ్ మరుగుదొడ్లు సౌకర్యవంతంగా ఉండేవి గడిచిన 10 రోజులుగా మరుగుదొడ్లకు తాళాలు వేసి ఉండడంతో ప్రయాణికు లకు అవస్థలు తప్పడం లేదు పారిశ్రామిక ప్రాంతంగా పేరున్న గణపురం మండల కేంద్రంలో మరుగుదొడ్లు మూత్ర శాలలు లేకపోవడం పట్ల స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పది రోజులుగా మరుగుదొడ్లకు తాళాలు వేసి ఉన్నప్పటికీ ఆర్టీసీ అధికా రులు మాత్రం స్పందించడం లేదు ప్రయాణికుల సౌకర్యార్థం ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి మరుగుదొడ్లను వాడుకలో కి తేవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# అన్నా నమస్తే.. తమ్ముడు బాగున్నావా !

**ఓటు బ్యాంకు కోసం మొదలైన పలకరింపులు...**

**గ్రామాల్లో పంచాయితీ సందడి**

**అండగా ఉంటా సపోర్ట్ చేయాలంటూ అభ్యరుల విన్నపాలు**

గీసుగొండ నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య)సర్పంచ్ ఎన్నికల హడావుడి గ్రామాల్లో జోరుగా నడుస్తుంది.ఓటు బ్యాంకు కోసం అభ్యర్థులు పలకరింపుల్లో స్పీడ్ పెంచారు.ఓటర్లు తారస పడిన ప్రదేశాల్లో ఎవరు కనిపించిన అన్నా నమస్తే...తమ్ముడు బాగున్నావా. .ఎం పెద్దయ్య,ఎం పెద్దమ్మ బాగున్నారా అంటూ పలకరింపులు చేస్తున్నారు. ఈసారి సర్పంచ్ కి నిలబడదామని అనుకుంటున్నాను, ఒక్కసారి కలిసి వెళ్లిపోదామని వచ్చాను అని మాట ముచ్చట కలుపు తున్నారు.ఈ సారీ చాన్స్ ఇవ్వండి అంటూ వేడుకుంటున్నారు.కాగా ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్,అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయడానికి ఎక్కువగా సన్నాహాలు చేస్తున్నారు.మళ్ళీ కలుస్తా ఏమన్నా కావాలంటే అడగండి అంటూ సలహాలు ఇస్తున్నా రు. కాగా అటు కాంగ్రెస్ రాజకీయ నాయకులు తాము అధికారంలో ఉన్నాము.అభివృద్ధి చేస్తున్నాం కాబట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో మేమే గెలుస్తాం అనే ధీమాతో ఉన్నారు.ఇటు ఆరు గ్యారెంటీలతో ప్రజలు మోసపోయారని ఈసారి బిఆర్ఎస్ కె పట్టం కడతారని బిఆర్ఎస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.కొన్ని గ్రామ పంచాయతీలలో ఏకగ్రీవం చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

# ఖర్చులకు పైసలెట్లా


మొదటి పేజీ తరువాయి..

వేటలో కొందరు అభ్యర్థులు ఉండగా మరికొందరు ఆస్తులను తనఖా పెట్టే యత్నాల్లో మరి కొందరు ఉన్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఫలితం గా డబ్బుల సర్దుబాటు కోసం పడరాని పాట్లు పడుతున్నారు. అయితే ఇప్పటికే నామినేషన్ల పర్వం మొదటి విడత పూర్తి కాగా రెండవ విడత ప్రారంభం కావడంతో పల్లెల్లో ఎన్నికల సందడి నెలకొంది. ఓటర్లను ప్రసన్నం చేసుకు నే పనిలో పడ్డ అభ్యర్థులను పలువురు మందు, విందు కావాలనే అడుగు తు న్నట్లు తెలుస్తుంది. ఫలితంగా కొందరు పోటీ దారులు ఖర్చు పెట్టేందుకు అప్పుల వేటలో పడ్డారు. ఒక వేళ ఖర్చు పెట్టినా గెలుస్తామో లేదో అనే భయం కూడా వారిని వెంటాడుతుంది. కొందరు ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించు కునేందుకు డబ్బుల కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. కొందరు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. మరి కొందరు తమకు ఉన్న భూమిలో ఎంతో కొంత విక్రయించేందుకు సిద్ధపడుతుండగా మరి కొందరు విక్రయం చారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఇది ఇలా ఉండగా రాత్రయితే చాలు ఆశావ హుల ఫోన్లు నిరంతరం మోగుతూనే ఉంటున్నాయి.దావత్ ల కోసం సామాజిక వర్గాలు, సంఘాల వారిగా పోటీ చేస్తున్న, పోటీకి సిద్ధమైన అభ్యర్థుల కోసం ఎదరు చూస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. పలువురు ఆశావహులు కూడా ఓటర్ల ను తమవైపు తిప్పుకునేందుకుఎవరడిగినా కాదనలేని పరిస్థితి కనిపిస్తుంది.

## పడరాని పాట్లు...

గ్రామ పంచాయతీ ఎన్నికలు షురూ కావడంతో మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో పోటీ చేసే అభ్యర్థులు సుమారు 20 లక్షల కు పైగా ఖర్చు చేసేందుకు వెనుకాడకం లేదనే వ్యాఖ్యలు ఆయా గ్రామాల నుండి వ్యక్తం అవుతున్నాయి. మరి కొందరు తమను ఏక గ్రీవంగా ఎన్నుకుంటే అభివృద్ధికి డబ్బులు నజరానాగా ఇస్తామని వాగ్దానం చేస్తున్నట్లు పలువురు పేర్కొంటు న్నారు. మేజర్ పంచాయతీ లకు దీటుగా జనరల్ రిజర్వ్ అయిన మైనర్ గ్రామ పంచాయతీల్లోనూ పోటా పోటీగా ఖర్చు చేసేందుకు ఆశావహులు సర్వం సిద్ధం చేసుకుంటున్నారు. సర్పంచ్ పదవి కీలకం కావడం తో పోటీకి సై అంటున్నారు. ఒక వేళ సర్పంచ్ గా ఓడిపోయినా ఆ సెంటిమెంట్ తో వచ్చే ఎంపిటిసి, జెడ్పిటీసీ ఎన్నికల్లో నైనా ఓ పదవి దక్కుతుందని ఆశపడుతూ ముందుకు సాగుతున్నారు.

# గ్రామాల్లో వేడెక్కిన రాజకీయాలు




దంతాలపల్లి,నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. రెండవ విడత ఎన్నికలు జరిగే దంతాలపల్లి మండలంలోని గ్రామాల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు పోటా పోటీగా నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. దీంతో గ్రామాల్లో రాజకీయ సందడి నెలకొన్నది. బీసీలు,జనరల్ కు కేటాయించిన సర్పంచ్ స్థానాల్లో పోటీ తీవ్రంగా ఉన్నది. ఏడదిన్నర కాలంగా ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయని చూస్తున్న ఆశావాహులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. మండలంలోని 18 గ్రామ పంచాయతీ సర్పంచులు, 166 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మొదటిరోజు నామినేషన్లకు అంత హడావుడి లేకపోయిన రెండో రోజు నుండి నామినేషన్లు జోరందుకోనున్నాయి.మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు నామినేషన్ల ప్రక్రియ ముగియనుంది.

మొదలైన దావతులు

గ్రామపంచాయతీ ఎన్నికలలో రాజకీయాలు వేడెక్కాయి. ఆయా వర్గాల ప్రజల మద్దతు కూడగట్టేందుకు అభ్యర్థులు బొమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. కుల సంఘాల వారీగా, యువకులను ఆకర్షించేందుకు అప్పుడే దావతులను మొదలుపెట్టారు. గ్రామాల్లో ఎవరిని గెలిపిస్తే బాగుంటుందని చర్చ కూడా ప్రజల్లో మొదలైంది. డిసెంబర్ 6 తేదీ నాటికి నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉండగా, తప్పనిసరిగా పోటీలో నిలవాలనుకునే అభ్యర్థులు గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈసారి తమకే మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరుతున్నారు. గ్రామ అభివృద్ధి,సంక్షేమానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పనులు చేస్తాననంటూ వాగ్దానాలు గుప్పిస్తున్నారు. కొందరు అభ్యర్థులు బల నిరూపణ కోసం ర్యాలీలు నిర్వహించి నామినేషన్లు దాఖలు చేయాలని ప్రణాళికలు చేస్తున్నారు. ప్రధానంగా జనరల్,బీసీలకు రిజర్వ్ చేసిన సర్పంచ్ స్థానాల్లో పోటీ తీవ్రంగా ఉంది. ప్రధానంగా కాంగ్రెస్, బిఆర్ఎస్,బిజెపికి చెందిన అభ్యర్థుల మధ్య పోటీ ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందినవారు ఇద్దరికి పైగా నామినేషన్లు వేయడానికి సిద్ధమవుతుండగా, వారిని బుజ్జగించేందుకు నాయకులు రంగంలోకి దిగుతున్నారు. ఓటర్లను తమ వైపునకు తిప్పుకొని ఎన్నికల్లో గెలుపొందేందుకు వ్యూహాలు రచిస్తున్నారు.ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని తహతహలాడుతున్నారు. డిసెంబర్ 6న నామినేషన్ల ఉపసహరణ మధ్యాహ్నం 3 గంటలకు ముగిసిన అనంతరం అభ్యర్థులకు ఆల్ఫాబెటికల్ ఆర్డర్లో గుర్తులను కేటాయించనున్నారు. ఆ మరుసటి రోజు నుంచి అభ్యర్థులు తమ గుర్తులతో విస్తృతంగా ప్రచారం నిర్వహించేందుకు సన్నాలు చేసుకుంటున్నారు.

# ఆదివాసి సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టి పడేలా మేడారం ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి..

శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాజాతరకు వచ్చేకోట్లా కోట్లాదిమంది భక్తులకు సౌకర్యార్థంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఆదివారం సెలవుదినం కావడంతో భక్తులు లక్షలాదిగా తరలివచ్చారు. కళ్యాణ మండపం,ప్రధానరోడ్డు విస్తరణ,ప్రహరీగోడ పనులు వెనుకబాటు కాకుండా అధికారులు జాగ్రత్తపడాలన్నారు. ఇప్పటికే పూర్తిచేయాల్సి ఉందన్నారు. డిశంబర్ 4 తేదీలోగా పనులు పూర్తిచేయాలని డెడ్ లైన్ విధించారు.మేడారం పనులు చరిత్రలోనేనిలిచిపోతాయన్నారు. జాతర ప్రాంగనంలో వెలుస్తున్న షాపులను చూస్తె జాతర ఇప్పుడే జాతరను తలపిస్తుందని జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లచ్చు పటేల్, గౌరవ అధ్యక్షులు అనంతరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మధుర కోళ్ల తిరుపతి,మాజీ సర్పంచ్ సునీల్ దొర, యూత్ అధ్యక్షుడు జంగసాయిరెడ్డి,కాంగ్రెసు పార్టీనాయకులు ,పూజారులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.



# నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలి




### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వర్ధన్నపేట, నవంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య:రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్ వార్డు సభ్యుల స్థానాలకు అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ల స్క్రూటీని పారదర్శకంగా నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.ఆదివారం జిల్లాలోని వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి, నల్లబెల్లి, ల్యాబర్తి గ్రామాల్లోని రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో అధికారులు నిర్వహిస్తున్న స్క్రూటీని కలెక్టర్ పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు





సూచనలు చేశారు. అనంతరం వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి రోడ్డుపై ఆరాబెట్టి ఉన్న ధాన్యాన్ని పరిశీలించి, వర్షాలు కురిసే అవకాశం ఉన్న దృష్ట్యా టార్పాలిన్ పై ధాన్యం ఆరబెట్టడంతో పాటు ధాన్యం తడవకుండా టార్పల్లిన్ కప్పాలన్నారు. నిర్వాహకులు, రైతుల కోరిక మేరకు ఈ కేంద్రానికి అదనంగా ప్యాడి క్లీనర్ కేటాయించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జడ్పీ సీఈఓ రామిరెడ్డి, తాసిల్దార్ విజయ్ ,సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సోమన్న మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### నియోజక వర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

రాయపర్తి,నవంబర్ 30(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని బురహాన్ పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బిజ్జల సోమన్న గుండెపోటుతో మరణించాడు.విషయం తెలుసుకున్న టిపిసిసి ఉపాధ్యక్షురాలు,పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదివారం ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ సోమన్న మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు.ఆయన జీవితమంతా గ్రామ అభివృద్ధికి, అంకితమైందని అన్నారు.సోమన్న కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,మాజి టిపిసిసి కార్యదర్శి బిల్లా సుదీర్ రెడ్డి,వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,పాలకుర్తి సోమనాధ ఆలయ చైర్మెన్ కృష్ణమాచార్యులు,ఆకుల సురేందర్ రావు,రెంటాల గోవర్ధన్ రెడ్డి,వనజ రాణి తదితరులు పాల్గొన్నారు.





### కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో

## గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు



గణపురం రూరల్ నవంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం శుక్ల దశమి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల గ్రామదేవతలకు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా పంచామృతాలు కాళేశ్వరం త్రివేణి సంగమ జలాభిషేకం నిర్వహించారు. అనంతరం పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు.

## మేడారం జాతర ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు ప్రణాళిక

### గట్టమ్మ దేవాలయం వద్ద ట్రాఫిక్ నియంత్రణ కీలకం

### ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటుకు జిల్లా

### ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్ కసరత్తు



ములుగు క్రైమ్, నవంబర్ 30: (మేజర్ న్యూస్ సూర్య):ఆసియా ఖండంలోని అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం శ్రీ సమ్మక్క సారక్క జాతర జనవరి నెలలో ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తులు ప్రధమంగా గట్టమ్మ దేవాలయన్ని సందర్శించి మొక్కులు చెల్లిస్తారు. ఈ సందర్భంగా గట్టమ్మ దేవాలయానికి భారీ సంఖ్యలో భక్తుల తాకిడి ఉన్న నేపథ్యంలో జిల్లా ఎస్ పీ వాహనాల రద్దీ పార్కింగ్ పై ప్రత్యేక శ్రద్ధ వహించారు.వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించి భక్తులకు అసౌకర్యం కలగకుండ ప్రత్యామ్నాయ దారిని ఏర్పాటు చేసేందుకు జిల్లా అటవీ అధికారి కిషన్ జాదవ్ తో కలిసి ఏర్పాట్లపై ఎస్ పీ పరిశీలించి ప్రణాళికను రూపొందించారు. ప్రభుత్వ వాహనాలు, ప్రైవేట్ వాహనాల పార్కింగ్ పై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో డి.ఎస్.పి ములుగు రవీందర్ , ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శంకర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శంకర్, ములుగు సీఐ సురేష్,ములుగు ఎస్సై వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, నవంబర్ 30 ,మేజర్ న్యూస్ సూర్య: జిల్లా లో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ, నవంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నేడు సోమవారం నిర్వహిం చే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు ఎన్నికల నిర్వహా ణలో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్య క్రమం రద్దు చేసిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

### గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ ముగిసే వరకు

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, నవంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య:2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి

## మంత్రి సీతక్క

తాడ్వాయి నవంబర్ 30మేజర్ న్యూస్ సూర్య : ప్రజా ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం మండలంలోని మేడార లో మంత్రి సీతక్క సమక్షంలో బిఆర్ఎస్ పార్టీనీ విడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే గ్రామాభివృద్ధి సాధ్యం అని నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, మండల పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అర్రెం లచ్చు పటేల్,సీనియర్ నాయకులు అనంత రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు ఇప్ప నాగేశ్వరరావు,మాజీ సర్పంచ్ సునీల్,సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముదురుకోళ్ల తిరుపతి, మండల యూత్ అధ్యక్షుడు సాయి రెడ్డి,శ్రీను, తోలెం కృష్ణ, రాంబాబు దుర్గయ్య, నువ్వ



నాతో శీను, సంజీవరెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

సంగెం, నవంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద ఆదివారం పరిశీలించారు. సంగెం మండలం నల్లబెల్లి, ఎల్గుర్రు రంగంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ ఆర్ఓ కేంద్రాలను పోస్టల్ బ్యాలెట్, హెల్ప్ డెస్క్,





పరిశీలించారు. ఆర్ఓ కేంద్రాల్లో అభ్యర్థుల కోసం కల్పించిన సహాయ కేంద్రం, వసతులు పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. పరిశీలనలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, తహసీల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు



# నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన మంత్రి

తాడ్వాయి నవంబర్ 30మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మేడారంలో పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు అల్లుడు,కుమార్తె అశ్విని శ్రవణ్ కుమార్ ల దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరయ్యారు. ముందుగా కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన





నాయకులు దనసరి సూర్య,ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాణి, గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్,ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లచ్చు పటేల్, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షుడు రవీందర్, పసర సీఐ దయాకర్ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ,మధుకర్, ఆదివాసి సంఘాల నాయకులు,పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### సీతంపేట, నాగారం క్లస్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయాలలో నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్







హసన్ పర్తి , నవంబర్ 30 ,మేజర్ న్యూస్ సూర్య: రెండో విడత మండలాల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఆదివారం మొదలైంది. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని సీతంపేట, నాగారం క్లస్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సందర్శించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. క్లస్టర్ నామినేషన్ల స్వీకరణ కేంద్రమైన సీతంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏయే గ్రామాల పరిధిలో సర్పంచ్ వార్డు స్థానాలకు నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద ఓటర్ల జాబితాను ప్రదర్శించాలని, హెల్ప్ డెస్క్ ద్వారా అభ్యర్థులకు నామినేషన్లకు సంబంధించిన సమాచారం అందించాలన్నారు. నామినేషన్ల స్వీకరణకు తగిన కౌంటర్లు ఉండాలన్నారు. ఎన్నికల విధులలో పాల్గొంటున్న అధికారులు, పంచాయతీ కార్యదర్శులు గుర్తింపు కార్డులను ధరించాలని సూచించారు. నాగారం క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట జెడ్పీ సీఈవో రవి, ఎంపీడీవో సుమనవాణి, తహసిల్దార్ కిరణ్ కుమార్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



## రెండో విడత ఐదు మండలాల్లో మొదలైన నామినేషన్ల ప్రక్రియ

### సర్పంచ్ స్థానాలకు 51, వార్డులకు 44 నామినేషన్లు

హనుమకొండ సూర్య ప్రతినిధి, నవంబర్ 30, మేజర్ న్యూస్ : రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ హనుమకొండ జిల్లాలోని ఐదు మండలాల్లో ఆదివారం మొదలైంది. ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ల పర్వం ప్రారంభమైంది. రెండో విడత ఐదు మండలాల్లో మొదటిరోజు సర్పంచ్ స్థానాలకు 51 నామినేషన్లు అభ్యర్థులు వేయగా, వార్డు స్థానాలకు 44 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఆర్ఓ, ఏఆర్ఓలకు సమర్పించారు. నామినేషన్ల మొదటి రోజైన ఆదివారం ధర్మసాగర్ మండలంలో సర్పంచ్ స్థానాలకు 21 నామినేషన్లు, వార్డు స్థానాలకు 19 నామినేషన్లు రాగా హసన్ పర్తి మండలంలో సర్పంచ్ లకు 8, వార్డులకు 11 నామినేషన్లు, ఐనవోలు మండలంలో సర్పంచులకు 8, వార్డులకు 6 నామినేషన్లు వచ్చాయి. వేలేరు మండలంలో సర్పంచ్ స్థానాలకు 6, వార్డులకు 6 నామినేషన్లు రాగా పరకాల మండలంలో సర్పంచులకు 8, వార్డు స్థానాలకు 2 నామినేషన్లు వచ్చాయి. ఐదు మండలాల్లోని క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాలలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేయగా అభ్యర్థుల నుండి ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు అధికారులు నామినేషన్ పత్రాలను స్వీకరించారు. కాగా రెండో విడత మండలాల్లో ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్, అధికారులు పరిశీలించారు. హసన్ పర్తి మండలంలోని సీతంపేట, నాగారం క్లస్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నామినేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. జడ్పీ సీఈవో రవి, పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, ఇతర అధికారులు పరకాల మండలంలోని వెల్లంపల్లి, నాగారం, లక్ష్మీపూర్, కామారెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఆయా మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలు నామినేష న్ల స్వీకరణ కేంద్రాలలో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు.

# ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలి

### జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు బి. మాయాదేవి








వరంగల్ ,నవంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ సజావుగా నిర్వహించుటకు ఎన్నికల అధికారులు ఎన్నికల నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు, రాష్ట్ర వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిషనర్ బి. బాల మాయాదేవి రిటర్నింగ్ అధికారులకు సూచించారు.ఆదివారం రెండవ విడత నామినేషన్ల ప్రక్రియను పరిశీలించడానికిసాధారణ పరిశీలకులు సంబంధిత మండలాలను సందర్శించారు. ఈ సందర్భంగా సంగెం, గీసుకొండ, నల్లబెల్లి, దుగ్గొండి మండలాల్లో నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పర్వతగిరి, వర్ధన్నపేట మండలాల్లో స్క్రూటినీ ప్రక్రియను పరిశీలించారు. స్క్రూటిని లోఎన్నికల నామినేషన్ల రికార్డుల సంరక్షణ, అభ్యర్థుల దరఖాస్తుల పరిశీలన, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రక్రియ,ఎన్నికల నియమ నిబంధనలను తూ చ పాటిస్తూ పారదర్శకంగా ఉండాలని పేర్కొన్నారు. తదనంతరం రెండవ విడత నామినేషన్ల స్వీకరణ జరుగుతున్న మండలాలు సంగెం, గీసుకొండ, నల్లబెల్లి దుగ్గొండి మండలాల్లోని నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు.నామినేషన్ల దరఖాస్తుల స్వీకరణ, నిబంధనల మేరకు ఉండాలని అన్నారు.ఎన్నికల ప్రక్రియలో లోపాలు చోటుచేసుకోకుండా, ప్రతి దశను నిష్పక్షపాతంగా, ఎన్నికల నిబంధనల మేరకు సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, ఎవరైనా నియమావళిని ఉల్లంఘించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పరిశీలనలో జిఎం ఇండస్ట్రియల్ అధికారి నరసింహామూర్తి , సంబంధిత మండలాల తాహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో కష్టపడ్డ వారికే పదవులు



## డోర్నకల్ ఎమ్మెల్యే, విప్ డాక్టర్ రామచంద్రనాయక్

మరిపెడ,నవంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య):పార్టీలో కష్టపడ్డ వారికే పదవులు దక్కుతాయని డోర్నకల్ ఎమ్మెల్యే, విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. మరిపెడ మండలంలోనిభార్గవ్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటినుంచి పార్టీలో కష్టపడి పనిచేసే వారికి పదవులు లభిస్తాయని వారిని తప్పకుండా పార్టీ గుర్తిస్తుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని. ప్రజలకు అందించే సన్న బియ్యం అలాగే రెండు వందల యూనిట్ల ఫ్రీ కరెంటును అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులను గెలిపించుకోవాలని సూచించారు. అనంతరం కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉమా మురళి నాయక్ ,మాలోత్ నెహ్రూ నాయక్, మాజీ సర్పంచ్ నూకల అభినవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా పార్టీ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, కాలం శ్రీనివాసరెడ్డి, కోట వెంకటరెడ్డి, నలబోలు శ్రీకాంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గుగులోత్ రవి నాయక్, మరిపెడ పట్టణ టౌన్ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్, ఐలమల్లు, గండి వీరభద్రం గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బిడ్డల ప్రాణాలను బలి తీసుకున్న కాంగ్రెస్

### అమరవీరుల త్యాగం వెలకట్టలేనిది
### మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ
### హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్





హనుమకొండ టౌన్ నవంబర్ 30 ,మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ బిడ్డల ప్రాణాలను కాంగ్రెస్ బలి తీసుకుందని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం కేసీఆర్ దీక్షా దివాస్ సందర్భంగా తెలంగాణ అమర వీరులకు నివాళులర్పిస్తూ నక్కలగుట్టలోని కాళోజీ విగ్రహం వద్ద నుంచి అదాలత్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.అనంతరం అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూకేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షను తక్కువ చేసే కుట్రను కాంగ్రెస్ చేస్తోందని,కేసీఆర్ చచ్చుడో - తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో చావు నోట్లో తలపెట్టి స్వరాష్ట్రాన్ని కేసీఆర్ సాధించారని తెలిపారు. తెలంగాణ కోసం 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం చేసిన నాయకుడిపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలే గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.అమరుల బలిదానాలకు కారణం కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ ద్రోహి కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. 420 హామీలు, 6 గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణలోని అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో మాజీ చైర్మన్లు మర్రి యాదవరెడ్డి, చింతం సదానందం, కార్పొరేటర్ సంకు నర్సింగ రావు, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీ నారాయణ, నాయకులు తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, పులి రజినీకాంత్, నయీముద్దీన్, సదాంత్, ఖలీల్, కోటేశ్వర్ రావు, రాజు, ఎస్ కే మహమూద్, రామ్మూర్తి, రాకేష్ యాదవ్, ప్రశాంత్, వినయ్, సంజీవ్, వినీల్ రావు, శ్రీకాంత్ చారి, నరేంద్ర, సృజన్, సందీప్ యాదవ్, శేఖర్, సారిక, దేవమ్మ, పూర్ణిమ, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో పలువురి చేరిక

### పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



భూపాలపల్లి రూరల్, నవంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ పార్టీ నుండి పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరగా మాజీ శాసన సభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డి వారిని ఆదివారం పార్టీలోకి ఆహ్వానించారు. భూపాలపల్లి మండలం, రామ్ నాయక్ తండాకు చెందిన, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోరిక అమృ నాయక్ లు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పోరిక జగన్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు అంగోత్ సంపత్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోరిక ప్రేమ్ సింగ్ నాయక్,పోరిక ప్రతాప్ సింగ్,మాజీ వార్డు సభ్యులు విస్లావత్ రాజ్ కుమార్,పోరిక సురేష్ కుమార్, పోరిక కిషోర్,పాద్య భాస్కర్, ధరంసోత్ బాల్ రాజ్,పోరిక శ్రీరామ్, భూక్య రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు

### కమిషనర్ చాహాత్ బాజ్ పాయి

వరంగల్ టౌన్, నవంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: బల్దియా ప్రధాన కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం సోమవారం నిర్వహిస్తున్న దృష్ట్యాడిసెంబర్ 1వ తేదీన సోమవారం జిడబ్ల్యూ ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిడబ్ల్యూఎంసీ కమిషనర్ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి నేడొక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని గమనించి గ్రేటర్ వరంగల్ నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు బల్దియా కార్యాలయానికి రాకూడదని కమిషనర్ కోరారు.

## రాయినిగూడెం పంచాయతీ ఏకగ్రీవం

### సర్పంచ్ ఈసం సునీత, ఉపసర్పంచ్ దేవేందర్ రావు



ములుగు రూరల్, నవంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య : రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్ మండలాల్లో నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుండగా మొదటి రోజు 52 సర్పంచ్ స్థానాలకు 18 నామినేషన్లు, 462వార్డు స్థానాలకు గాను 37 నామినేషన్లు దాఖలయ్యాయి. అయితే ములుగు మండలం రాయినిగూడెం గ్రామ పంచాయతీ పూర్తిగా ఏకగ్రీవం అయ్యింది. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల తొలి రోజునే గ్రామస్థులు సంపూర్ణ ఐక్యతతో సర్పంచ్, ఉప సర్పంచ్తో పాటు 8వార్డులపై ఏకగ్రీవ తీర్మానం చేశారు. గ్రామ అభివృద్ధి, శాంతి సౌహార్దం కోసం తీసుకున్న ఈ నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. ఏకగ్రీవమైన రాయినిగూడెం సర్పంచ్గా ఈసం సునీత, ఉప సర్పంచ్గా ఎ.దేవేందర్ రావు లను ఎన్నుకున్నారు. అదేవిధంగా వార్డు సభ్యులుగా కొప్పుల శ్రీను, పాయం సునీత, గొంది పాపయ్య, వజ్జ స్వరూప, గూడెల్లి అరుణ, చెరుకుల సమ్మయ్య, తవిటి లక్ష్మీలు ఎంపికయ్యారు. రేపు వీరు అందరూ సింగిల్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. రాజకీయ వేడి నడుమ రాయినిగూడెం గ్రామం చూపిన ఐక్యత ఉదాహరణగా నిలుస్తోంది. రెండో విడత నామినేషన్లకు ఇంకా రెండు రోజులు గడువు ఉంది.

# తొర్రూర్ ఆర్డీవో పలు గ్రామాల్లో నామినేషన్ల పరిశీలిన



తొర్రూర్ నవంబర్ 30 ,మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక మండల పరిధిలోని నామినేషన్ అర్జీలు స్వీకరణ మొదటి రోజు కావడంతో తొర్రూర్ మండలంలో ఉన్న ఆయా గ్రామాలు అమ్మపురం గుర్తురు మడిపల్లి అరిపిరాల వెంకటాపురం గ్రామాల్లో ఆర్డీవో పర్యటించి రిటర్నరీ అధికారులను కలిసి నామినేషన్ అర్జీల స్వీకరణ పైన తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో గణేష్ మాట్లాడుతూ ఎన్నికల్లో నిలబడే అభ్యర్థులు ప్రభుత్వం విడుదల





చేసిన సర్క్యులర్ ప్రకారం వారి యొక్క అర్జీలను సమర్పించాలని ఆయన కోరారు. నామినేషన్ పత్రాలు సమర్పించే సమయంలో అభ్యర్థి తనకు సంబంధించిన పత్రాలను సరిగా అందించకపోతే, దానికి పూర్తి బాధ్యత అభ్యర్థి దేనిని ఆయన తెలిపారు. కావున ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రజలు నూతన నామినేషన్ వేసే అభ్యర్థులు ప్రభుత్వ నిబంధనలను తూచా తప్పకుండా పాటించి అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి

### జిల్లా ఉపాధ్యాయుడు నరేష్

ములుగు, నవంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య : ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, ములుగు మండల ఎన్నికల ఇన్చార్జి భర్తాపురం నరేష్ పిలుపునిచ్చారు. ఆదివారం ములుగులో బీజేపీ మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండో విడత నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన తరుణంలో మండలంలోని ప్రతీ గ్రామ పంచాయితీలో సర్పంచ్, వార్డు సభ్యుల పోటీల్లో బీజేపీ అభ్యర్థులు తప్పనిసరిగా నామినేషన్ దాఖలు చేయాలని సూచించారు. కేంద్రంలో నరేంద్ర మోదీ నాయకత్వంలో గ్రామీణాభివృద్ధికి అనేక కేంద్ర నిధులతో పథకాలు అమలవుతున్నాయని గుర్తు చేశారు. మరింత అభివృద్ధి జరగాలంటే పార్టీ అభ్యర్థులు గెలుపొందాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, బీజేపీ నాయకులు జినుకల కృష్ణాకర్ రావు, శ్రీలమంతుల రవీంద్రాచారి, గంగిశెట్టి రాజ్ కుమార్, కొర్ర సుమలత, కుక్కల పవన్ కళ్యాణ్, లకావత్ రాజ్ కుమార్, లింగంపల్లి రవీందర్రావు, గుండెబోయిన శ్రీహరి గౌడ్, బద్దుల లక్ష్మి, యాట సాగర్, వైనలా సంపత్, ఓదెల జనార్ధన్, మేకల రవి, భరత్, సంపత్, సిద్ధు, ఒజ్జల కిరణ్, ఆకుల రాజేందర్, కట్టయ్య, విజేందర్, సూత్రాల రాజు, ప్రశాంత్, తంగళ్ళపల్లి విక్రమ్, జితేందర్రావు తదితరులు పాల్గొన్నారు.




## దత్తాత్రేయ ఆలయంలో శ్రీను బాబు దంపతులు ప్రత్యేక పూజలు



కాటారం ,నవంబర్ 30, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం లోని ధన్వాడ గ్రామంలోనీ శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో దత్త నవరాత్రుల సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శీను బాబు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అరుణ హోమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీను బాబు ఆదివారం జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయు రారోగ్యాలతో జీవించాలని, సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు. అనంతరం వేద పండితులు శ్రీను బాబు దంపతులకు ఆశీర్వచనం అందించారు.శ్రీ మంత్రకూట సీతారామ గౌతమేశ్వర వేద పాఠశాల విద్యార్థి బృందాన్ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి వెలకట్టలేనిది వరంగల్లో ప్రైవేట్ టీచర్స్ కు ఘన సన్మానం



ములుగు, నవంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య : ఉపాధ్యాయ వృత్తి వెలకట్టలేనిదని, నిబద్ధతతో పనిచేస్తూ ఉత్తమ పౌరులను తీర్చిదిద్దడం సంతోషకరమని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షబ్బీర్ అలీ, మాస్టర్ జీ విద్యాసంస్థల చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, ఉమ్మడి వరంగల్ టీపీటీఎఫ్ అధ్యక్షుడు సునీల్ కుమార్ అన్నారు. తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ హైదర్ మణికంఠ ప్లాజాలో జరిగిన కార్యక్రమంలో ప్రైవేట్ ఉపాధ్యాయ పురస్కారం – 2025 పేరిట ములుగు జిల్లాకు ఐదుగురు ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తక్కువ వేతనాలు ఉన్నా చిత్తశుద్ధితో పనిచేస్తూ వృత్తికి న్యాయం చేస్తున్నారన్నారు. ఉపాధ్యాయ వృత్తికి కొలమానం లేదని, ఎదిగిన విద్యార్థుల ఉన్నత కొలువులే ప్రామాణికమన్నారు. ఈ సందర్భంగా ములుగు జిల్లాకు చెందిన ఎండీ.చాంద్ పాషా, జక్కుల వేణు, జగదీష్, విజయ్, శ్యామ్లను ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్ తండా సర్పంచ్ గా మోహన్ లాల్ ఏకగ్రీవం

రాయపర్తి,నవంబర్ 30(మేజర్ న్యూస్ సూర్య): మండలంలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని నమోదు చేసింది. బాలాజీ నగర్ తండా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మోహన్ లాల్ ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలు చేయడంతో ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.అనంతరం మోహన్ లాల్ ఆదివారం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్,కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హను మాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా మోహన్ లాల్ ను ఝాన్సిరాజేందర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి



### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నల్లబెల్లి, నవంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య : గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం నల్లబెల్లి మండల కేంద్రంతో పాటు నారక్కపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ కేంద్రాల్లో నామినేషన్ స్వీకరణను పరిశీలించారు.జిల్లాలో రెండవ దశలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ నాలుగు మండలాల్లో నేటి నుండి ప్రారంభమై నందున ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. నామినేషన్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ ద్వారా అందిస్తున్న వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడిఓ తదితరులు పాల్గొన్నారు.







### పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల



హనుమకొండ టౌన్, నవంబర్ 30 , మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదివారం తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయటానికి నాయకులు అందరిని కలవటం పత్రికల్లో చూశానని ఇది మంచి శుభ సూచికమని అభినందించారు. అలాగే పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని తెలిపారు. ఇప్పుడు జరగబోయే, భవిష్యత్తులో జరగబోయే ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరెలా కార్యాచరణ తయారు చేసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ ఇనగాలకు సూచించారు.

# మత్తు వదలండి... మైదానానికి రండి

### క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసానికి కూడా ఎంతో ఉపయోగపడతాయి

### హన్మకొండ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు

హనుమకొండ టౌన్, నవంబర్ 30 ,మేజర్ న్యూస్ సూర్య: హన్మకొండ భీమారం ప్రాంతంలో హన్మకొండ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని టోర్నమెంట్ ను ప్రారంభించారు. టోర్నమెంట్ను ప్రారంభిస్తూ సరదాగా క్రీడాకారులతో కలిసి బ్యాడ్మింటన్ ఆడుతూ, వారి ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. ఎమ్మెల్యే హాజరు క్రీడాకారుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది.అనంతరం బ్యాకింగ్ కోచ్ శీలం నరేందర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని, క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలని తెలిపారు. నేటి ఓటమి రేపటి గెలుపుకు నాంది అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక ఫోకస్ పెట్టిందని, తెలంగాణ రాష్ట్రంలోనే నాలుగవ స్పోర్ట్స్ స్కూల్ హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభించామని, పర్వతగిరి మండలం కల్లెడకు చెందిన పారా అథ్లెట్ దీప్తి జీవాంజీకి ప్రభుత్వం కోటి రూపాయలు





ఇచ్చి ప్రోత్సహించిందని చెప్పారు. నేను కూడా స్పోర్ట్స్ మెన్ అని, వర్ధన్నపేట నియోజకవర్గంలో క్రీడారంగ బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నానని తెలిపారు.విద్యార్థులు, యువత మత్తును వదిలి మైదానాలకు చేరుకోవాలని, క్రీడాకారులకు ఒక స్పోర్ట్స్ మెన్ గా అనునిత్యం అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అలాగే హసన్పర్తి ప్రాంతంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయడానికి తాను కృషి చేస్తున్నానని స్టేడియం ఏర్పాటు అవుతుందని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఆర్గనైజర్ ,కాంగ్రెస్ నాయకులు, కనపర్తి కిరణ్, వీసం సురేందర్ రెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ వ్యాన్ డ్రైవర్ల వేతనాలు పెంచాలి



### అఖిలపక్ష పార్టీలు, విద్యార్థి యువజన సంఘాల డిమాండ్

### ఒక రోజు సమ్మెకు పిలుపునిచ్చిన

### స్కూల్ వ్యాన్ డ్రైవర్ ల అసోసియేషన్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 30 మేజర్ న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ది కాకతీయ ప్రవేట్ స్కూల్స్ బ్రాండ్ డ్రైవర్స్, క్లీనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ సమావేశానికి సిపిఐ కాంగ్రెస్ బిజెపి డి.ఎస్.పి టి ఆర్ పి ఏఐటీయూసీ విద్యార్థి యువజన సంఘాలు ఏఐఎస్ఎఫ్, ఎన్ ఎస్ యుఐ, ఏఐవైఎఫ్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోతుకు.ప్రవీణ్ కుమార్, పీప్పాల రాజేందర్, గీసా సంపత్, క్యాథరాజు సతీష్,కొత్తూరి రవీందర్, రవి పటేల్,వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసెఫ్,మట్టేవాడ సురేష్ లు హాజరై మాట్లాడుతూ ది కాకతీయ స్కూల్ వ్యాన్ డ్రైవర్ క్లీనర్ అసోసియేషన్ మూడు డిమాండ్లు డ్రైవర్ వేతనం 20వేలు, క్లీనర్ వేతనం పదివేలు 12 నెలల జీతం చెల్లించాలని ఇద్దరు పిల్లలకు ఉచిత విద్యను అందించాలని డిమాండ్లతో ప్రవేట్ స్కూల్ యాజమాన్యం (ట్రస్మా)ముందు తీసుకెళ్లినప్పటికీ ఏ ఒక్క డిమాండ్ కూడా పరిష్కారం కాలేదని అన్నారు. ప్రైవేటు పాఠశాలలు ప్రతి సంవత్సరం స్కూల్ ఫీజులు పెంచుకుంటూ పోతూ యాజమాన్యం లాభాలలో ఉన్నప్పటికీ డ్రైవర్లకు, క్లీనర్లకు జీతాలు పెంచకపోవడం చాలా దారుణమని అన్నారు. వెంటనే వీరి డిమాండ్ నెరవేర్చకపోతే ఒకరోజు సమ్మెకు పులుపునివ్వడం జరిగిందని ఆ సమ్మెకు అన్ని రాజకీయ విద్యార్థి యువజన సంఘాలు మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో ది కాకతీయ ప్రవేట్ స్కూల్ వ్యాన్స్ క్లీనర్ అసోసియేషన్ నాయకులు నాతరి ప్రదీప్,పువ్వాడ రాంబాబు,జైద నర్సింగ్,మీసాల శ్రీనివాస్, జైద మధు, బొల్లపల్లి అశోక్, ఓరిగంటి కిరణ్,ఎండి షఫీ, నేలి మొగిలి, దుబ్బాక సందీప్ తదితరులు వందమంది పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### సర్పంచ్ ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించాలి

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నెక్కొండ, నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): రానున్న స్థానిక సంస్థ ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పిలుపునిచ్చారు .ఆదివారం నెక్కొండ పట్టణంలోని వాసవి కల్యాణ మండపం లో మండల స్థాయి కార్యకర్తల సమావేశా జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా





హాజరైన ఎమ్మెల్యే మాధవ రెడ్డి మాట్లాడుతూ అభ్యర్థుల గెలుపు కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు .రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ లు ప్రజలకు వివరించాలని సూచించారు. అభివృద్ధి ద్యేయం గా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తున్నాదుకు ప్రజలు అభినంది స్తున్నారన్నారు. వారి సహకారంతో రాబోయే గ్రామపంచాయతీ,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.ఈ సమావేశంలో అధికార పార్టీకి ఓటు వేసి పల్లెల్లో అభివృద్ధికి బాటలు వేద్దామన్నారు.ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ,పెండం రామానంద్ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు డాక్టర్ పులి అనిల్ కుమార్ మండల అధ్యక్షులు బక్కి అశోక్ మాజీ జడ్పీటీసీ బానోత్ సింగులాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, ఆవుల శ్రీనివాస్ , మాదాటి శ్రీనివాస్ లావుడ్యా తిరుమల్ , వేముల సాంబయ్య పాలయి రవి కుమార్ ,మాధవరెడ్డి,రవి మండల ఉపాధ్యక్షులు గరికపాటి హనుమంతరావు పోలిశెట్టి భాను రామాలయం కమిటి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివకుమార్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారావు శిరీష రాము మహిళా మండల అధ్యక్షురాలు తాటిపత్రి నాగేంద్రమ్మ మార్కెట్ డైరెక్టర్లు రావుల మైపాల్ రెడ్డి ,దూదిమెట్ల కోలయ్య కొత్తపెల్లి రత్నా, రమేష్ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి మండల , పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న

## రజితకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం

చెన్నారావుపేట నవంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: చెన్నారావుపేట మండలం కాలనీకి చెందిన మాట్టేవాడ రజిత అనారోగ్యం బాధపడు తుండగా స్థానిక పార్టీ నాయకత్వం ద్వారా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక నాయకులతో కలిసి.ఆదివారం వారిని పరామర్శించి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది. అనంతరం బి ఆర్ ఎస్ గ్రామ యూత్ సభ్యుడు బారేపాక నవీన్ తల్లి చిలుకమ్మ అనారోగ్యంతో ఉండడంతో వారిని పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్మెట సాంబయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి సాదు నర్సింగరావు, నాయకులు పసునూరి యాకోబు, పందిర్ల రాజేందర్, జెంగిలి కిరణ్,జెంగిలి పాణి, ఆకులపల్లి సుదర్శన్, బారేపాక నవీన్, ప్రవీణ్, పులిచెరు కనకరాజ్, మాదాసి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని తప్పనిసరి పాటించాలి

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

### నామినేషన్ కేంద్రాల తనిఖీల్లో జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్



టేకుమట్ల నవంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: స్థానిక సంస్థల ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని, ప్రశాంత వాతావర ణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహిస్తామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా టేకుమట్ల మండలంలోని గర్మిళ్లపల్లి, వెలిశాల గ్రామపంచాయతీలలో నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ ఎన్నికల నియమా వళిని తప్పనిసరి పాటించాలని, నామినేషన్ ప్రక్రియ నిష్పక్షపాతంగా, శాంతియుతంగా సాగేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని, ఎన్నికల్లో శాంతి భద్రతలను కాపాడడంలో ఎట్టి పరిస్థితిలో రాజీపడడం ఉండదని, ఎన్నికల నియమావళిని భంగపరిచే వ్యక్తుల పైన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో పకడ్బందీ బందోబస్తు టీంలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సిఐ డి మల్లేష్, టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**గొల్లపల్లిలో బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్,బిజెపి నాయకులు**



పరకాల ,నవంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం సంగెం మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ వార్డు మెంబర్ నూనెల అనిల్, నాయకులు నూనెల సమ్మయ్య, నూనెల ఆగయ్య, బిజెపి నాయకులు మాజీ ఉప సర్పంచ్ పెరబోయిన రాజుకుమార్ ఆ పార్టీలకు రాజీనామా చేస్తూ గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బాబు మల్లేష్, నాయకులు మేకల మొగిలి, బాబు రమేష్,పెరబోయిన మల్లయ్య,బాబు కుమార్,దాసరి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

**పరకాల ఆర్డీఓ డాక్టర్ కె నారాయణ**



పరకాల ,నవంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని పరకాల ఆర్డీఓ డాక్టర్ కె .నారాయణ సంబంధిత అధికారులకు సూచించారు. ఆదివారం పరకాల మండలం కామారెడ్డి పల్లి నామినేషన్ సెంటర్ ను పరిశీలించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు.



## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో

# కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి



**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారు**

**గవిచర్ల గ్రామానికి చెందిన 50 మంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరిక**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

పరకాల, నవంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం యందు సంగెం మండలం గవిచర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ వార్డ్ మెంబర్ పెంతల మోహన్ , బిఆర్ఎస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కొండోజు జగదీశ్ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అనంతరం వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని అన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకి గుర్తింపు లభిస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వైపే ప్రజలు చూస్తున్నారని



గ్రహించి, బి.ఆర్.ఎస్, బిజెపి పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. అలాగే, కొత్తగా చేరిన కార్యకర్తలకు స్వాగతం పలుకుతూ పాత, కొత్త లేకుండా అందరూ కలిసి కట్టుగా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలకు చేరిన వారిలో పెంతల శ్రీనివాస్, సుధాకర్, కర్ణాకర్, సతీష్, మహేష్, బుచ్చిరెడ్డి, సాంబరాజు దాదాపు 50 మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామినేషన్ల పర్వం షురూ

**గీసుగొండలో తొలిరోజు సర్పంచ్ పదవులకు**

**7 నామినేషన్లు.. వార్డు సభ్యులకు 3 దాఖలు**

గీసుగొండ నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య)డిసెంబర్14న జరగనున్న రెండవ విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల పర్వం మొదలైంది. గీసుగొండ మండల పంచాయితీ ఎన్నికలలో మొదటి రోజు 7 క్లస్టర్ లలో





సర్పంచ్ కి ఏడు,వార్డులకు మూడు నామినేషన్ లు వచ్చాయని ఎంపీడీవో వి.కృష్ణవేణి తెలిపారు.మండలంలో మొత్తం 21 గ్రామాలు,188 వార్డులు ఉండగా మొదటి రోజు 7 క్లస్టర్ల లో మనుగొండ నుండి కుంట స్వామి , అనంతారం నుండి మండ సృజన్ , మచ్చాపురం నుండి వేల్పుల మమత , గీసుగొండ నుండి పసుల రాజేందర్,కొనయమాకుల నుండి వజ్ర రాజు,హర్జ్యా తండా నుండి బోడ హరి, గంగదేవిపల్లి నుండి గోనె శివాని సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ వేశారు.వార్డు సభ్యులకు గాను మనుగొండ 7వ వార్డు కు తుప్పరి రంజిత్ ,కొనయమాకులలో 1వ వార్డు కు సద్దాం హుస్సేన్ ,2వ వార్డుకు మార్గం వెంకటేశ్వర్లు నామినేషన్ లు వేసినట్లు ఎంపీడీవో తెలిపారు.మంగళవారం వరకు నామినేషన్లు స్వీకరిస్తామని పోటీ దారులు సరైన పత్రాలు తీసుకురావాలని అన్నారు.నామినేషన్ ప్రక్రియను స్పెషల్ ఆఫీసర్ సురేష్,మండల తహసిల్దార్ ఎండి రియాజుద్దీన్ పరిశీలించారు.

### నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలకు

# సముచిత స్థానం గౌరవం లభిస్తుంది

### - టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి





దేవరుప్పుల నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన దాదాపు 20 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆ గ్రామ నాయకుల ఆధ్వర్యంలో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి సమక్షంలో పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి నూతనంగా పార్టీలోకి చేరిన కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం గౌరవం లభిస్తుందని స్థానిక సంస్థల ఎన్నికల్లో కొత్త పాత అనే తేడా లేకుండా కార్యకర్తలంతా సమిష్టిగా పార్టీ గెలుపై కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ లో చేరికలపర్వం జోరుగా కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య సజ్జన్ నాయక్ మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న దౌపాటి రవి ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## బయ్యారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రోడ్డుపై గుంతలు పూడ్చివేత





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 30. మండలంలో కేంద్రంలో అనేక నెలలుగా గాంధీ సెంటర్ నుండి ఆంధ్ర బ్యాంకు కు వెళ్లే ప్రధాన రహదారి వన్నం రామారావు ఇంటి సమీపంలో గుంతలు పడి బురదమయం అయి ప్రజలు ఇబ్బంది పడుతున్న తరుణంలో గుంతలు పూడ్చుడానికి గ్రామపంచాయతీ అధికారులు ట్రాక్టర్ తో మట్టి పోసి చదునుచేయకపోవడంతో అటువైపు వెళ్లే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులను గమనించిన రిజిస్ట్రేషన్ 348/2021 ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం శ్రమదానం చేసి గుంతలను పూడ్చుడం జరిగింది.రోడ్డు చదును చెయ్యడం పట్ల వాహనదారులు హార్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయిని ఇంద్రారెడ్డి,కపిల్,సంపత్ యాదవ్,బిజ్జ కనకయ్య,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ బరిలో ఉంటా గెలుస్తా ప్రజల ఆశీర్వాదం నాకుంది

### - సర్పంచ్ అభ్యర్థి, చౌదర్ పల్లి సతీష్



లింగాలఘణపురం నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండలం మణిక్యపురం గ్రామ సర్పంచ్ బిజెపి పార్టీ అభ్యర్థిగా చౌదర్ పల్లి సతీష్ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు ఎన్ని పన్నాగాలు పన్నిన నా విజయంను ఎవరూ ఆపలేరు అని,ఎందుకంటే గ్రామ ప్రజల ఆశీర్వాదం నాకు ఉంది అని ధీమా వ్యక్తంచేశారు. అదేవిధంగా గ్రామంలోని 1 ,2,5 ,8 వార్డులో వార్డు సభ్యులను నిలబెట్టగా వారు కొంతమంది మాటలకు వెనకడుగు వేయడం వలన నా కుటుంబ సభ్యులతో ఆ వార్డుల్లో నామినేషన్ వేయించడం జరిగిందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురయిన మొక్కవోని దీక్షతో బరిలో నిలబడి గెలుస్తాన్నానరు.

## రెండో విడత నామినేషన్లు షురూ

### - గడువులోగా దాఖలు చేయండి
### - ఆర్డీవో గణేష్





దంతాలపల్లి,నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు మంగళవారం చివరి రోజు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసేందుకు ఎక్కువ వచ్చే అవకాశం ఉన్నందున రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్వీకరణకు నామినేషన్ పత్రాలు, హెల్ప్ డెస్క్ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని మండల ఆర్డిఓ గణేష్ తెలిపారు.ఆదివారం దంతాలపల్లి మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 18 గ్రామ పంచాయతీలు 166 వార్డు నామినేషన్ల స్వీకరణకు మంగళవారంతో నామినేషన్ ప్రక్రియ ముగుస్తుందని, అభ్యర్థులు నిర్దేశించిన సమయంలో గా ఏర్పాటు చేసిన క్లస్టర్ గ్రామపంచాయతీలు నామినేషన్లు దాఖలు చేయాలన్నారు. నామినేషన్ కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు మార్గదర్శకాలు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. అభ్యర్థులు ఆలస్యం చేయకుండా, నిర్ణీత సమయాల్లోనే నామినేషన్లు దాఖలు చేసుకోవాలన్నారు.వారి వెంట తహసిల్దార్ సునీల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇక్కడ కూల్చారు..అక్కడ మరిచారు.!





కొడకండ్ల,నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) గత కొన్ని రోజులుగాకొడకండ్ల మండల కేంద్రంలోని జరుగుతున్నటువంటి 100 సర్వేనెంబర్ అక్రమ నిర్మాణాలను కూల్చివేయాల అని పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేయడం వల్ల అధికార యంత్రాంగం ప్రభుత్వ భూమిని గుర్తించి బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో వెలసినటువంటి రేకులను తొలగించిన రెవెన్యూ సిబ్బంది, డబల్ బెడ్ రూమ్ కు ఎదురుగా ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని కొంతమంది వ్యక్తులు ఎలాంటి పత్రాలు లేకుండా అక్రమ నిర్మాణాలు, చేపట్టినారు వాటిని తొలగించి వాటి స్థానంలో ప్రభుత్వ భూమి అని బోర్డును నాటాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి

### - పోటీ చేస్తున్న ప్రతి గ్రామ పంచాయితీ పై బిఆర్ఎస్ జెండా ఎగరాలి
### - బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్ గౌడ్



లింగాలఘణపురం నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) : గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని లింగాలఘణపురం మండల అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా బస్వగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామస్థాయి సమస్యలు, అభివృద్ధి అవసరాలను తీర్చటానికి ప్రజల్లో నమ్మకం ఏర్పరచాలి. పార్టీ మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రామాల్లో సమన్వయం పెంచుకుంటూ, అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు.సమావేశంలో స్థానిక నాయకులు, సర్పంచ్, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న నియోజకవర్గ ప్రజల కోసమే పనిచేస్తున్న

- బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థుల పోటీ మొత్తం రేవంత్ రెడ్డి పైనే
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



చెన్నారావుపేట నవంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య : సర్పంచ్ ఎన్నికలలో భాగంగా చెన్నారావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం మండల టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న నియోజకవర్గ ప్రజలతోనే ఉంటున్నామన్నారు.. అంతేకాకుండా.నర్సంపేట నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి మీద మా పార్టీ సర్పంచ్ అభ్యర్థులను పోటీ పెడుతున్నా నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండేళ్లలో గ్రామాలలో ఏమి అబివృద్ధి చేశారో చెప్పాలని.రెండేళ్లలో నర్సంపేట అభివృద్ధిపై



ముఖ్యమంత్రి ఎందుకు సమీక్షచలేదు,నిధులు ఎందుకు ఇవ్వలేదు ప్రజలకు చెప్పి ప్రజలను ఓట్లు అడగాలి అన్నారు.నేను శాసన సభ్యునిగా,ఎమ్మెల్యే సొంత ఊరుకు,సొంత మండలానికి బి ఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు.సన్న వడ్ల బోనస్ ఏమైంది,సంపూర్ణ రుణమాఫీ ఏమైంది,పెంచినా రైతు భరోసా ఏమైంది, మహిళలకు, వృద్ధులకు, యువతకు ఇచ్చిన హామీలు ఏమైనవో స్థానిక ఎమ్మెల్యే,ముఖ్యమంత్రి వచ్చినప్పుడు నర్సంపేటలో సమాధానం చెప్పాలని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు,సొసైటీ చైర్మన్లు,మాజీ జడ్పీటీసీ,క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి,వర్కింగ్ ప్రెసిడెంట్,ఉప అధ్యక్షులు, అధికార ప్రతినిధి,మండల నాయకులు,సొసైటీ డైరెక్టర్స్,మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు,అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు. పార్టీ శ్రేణులు, పాల్గొన్నారు.

# వాంకుడోత్ మంక్త్య పవార్ ఫౌండేషన్ ఆవిర్భావం

- ఫౌండేషన్ పోస్టర్ ఆవిష్కరించిన నేషనల్ కమిషన్ మెంబెర్ ఫర్ ఎస్టీ: జాటోత్ హుస్సేన్ నాయక్

కొడకండ్ల నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): కొడకండ్ల మండలంలోని పెద్దబావి తండాకు చెందిన వాంకుడోత్ మంక్త్య పవార్ ఇటీవల మరణించగా వారి కుమారుడు డాక్టర్ భాస్కర్ పవార్ నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ ఆర్ఎస్ఐఆర్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ వారి తండ్రి జ్ఞాపకార్థం ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ముఖ్య అతిథిగా జాటోత్ హుస్సేన్ నాయక్ నేషనల్ కమిషన్ మెంబెర్ ఫర్ ఎస్టీ చేతుల మీదుగా వాంకుడోత్ మంక్త్య పవార్ ఫౌండేషన్ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ దివంగత వాంకుడోత్ మంక్త్య ను స్మరించుకుంటూ సమాజ సేవకు నాంది పలుకుతూ, మానవతా విలువలు, విద్య సామాజిక అభివృద్ధినీ పెంపోందించే లక్ష్యంతో ముందుకు వెళ్లాలన్నారు. అలాగే తండ్రి సేవలు చిరస్మరణీయమని, వారి పేరుతో ఫౌండేషన్ స్థాపించడం గొప్ప విషయమని కొనియాడారు. అలాగే బీసీ అజాది ఫెడరేషన్ తెలంగాణా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కూడికాల భాస్కర్ మాట్లాడుతూ సామజిక సేవలలో భాగంగా బ్లడ్ డొనేషన్ క్యాంపులు, వివిధ రంగాలలో ఉన్నవంటి మార్పుల అవగాహన సధస్సులు, హ్యూమన్ రైట్స్, కన్స్యూమర్ రైట్స్ ఆసరా లేని నిరుత్సాహకులకు అండగా ఉండాలన్నారు. ఈ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ భాస్కర్ పవార్ మాట్లాడుతూ మా తండ్రి బాటలో నడుస్తూ గత 20 సంవత్సరాల నుండి నేను చేస్తునటువంటి సామాజిక సేవలుతో పాటు తండ్రి ఆశయాలను, విలువలను కొనసాగిస్తూ, నిస్వార్ధ సేవ ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకోవారవడమే ఫౌండేషన్ యొక్క ముఖ్య లక్ష్యం అని పేర్కొంటూ జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో ముందుకువెళ్తుందని అన్నారు. అధికారికంగా ఈ ఫౌండేషన్ అధ్యక్షులుగా డాక్టర్ వాంకుడోత్ భాస్కర్ పవార్ ఉపాధ్యక్షులుగా వాంకుడోత్ యాకుబ్ నాయక్ వాంకుడోత్ చిన్న నాయక్ జనరల్ సెక్రటరీగా లూనవత్ సందీప్ నాయక్ జాయింట్ సెక్రటరీగా వాంకుడోత్ నరేందర్ నాయక్ ట్రెజరర్ గా వాంకుడోట్ స్వాతి ఎక్సక్యూటివ్ మెంబెర్స్ గా వాంకుడోత్ సత్తెమ్మ లూనవత్ శిరీష అమ్మి వాంకుడోత్ దీనేష్ నాయక్ నియామకం అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుంది
- సీఎం మీటింగుని విజయ వంతం చేయండి
- ఎమ్మెల్యే దొంతి







చెన్నారావుపేట, నవంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త నాయకులు పనిచేయాలని స్థానిక నర్సంపేట నియోజకవర్గశాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి పిలుపునిచ్చారు... డిసెంబర్ 05 న అభివృద్ధి పనులను శంకుస్థాపన చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారని.ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు..150 కోట్లతో ఫోర్ లైన్ రోడ్లు నిర్మాణం 55 కోట్లతో రోడ్డు రోడ్డు నిర్మాణం సెంట్రల్ లైటింగ్స్ ఇంటిగ్రేటెడ్ పాఠశాల మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు మండలానికి 3 వేల కోట్ల రూపాయల రుణ సౌకర్యం కల్పిస్తున్నామని పాకాల ఆయకట్టు కాలువల నిర్మాణాలు వాగు పైన వంతెన నిర్మాణం చేపట్టామని వారు అన్నారు...ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాధవ రెడ్డి మాట్లాడుతూ అభ్యర్థుల గెలుపు కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు ...రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ లు ప్రజలకు వివరించాలని కోరారు..అభివృద్ధి ద్యేయం గా కాంగ్రెస్ పార్టీ పని చేస్తున్నారని ప్రజలు అభినందిస్తున్నారు..వారి సహకారంతో రాబోయే అన్ని గ్రామాలలో స్థానిక సంస్థ ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఈ సమావేశంలో అధికార పార్టీకి ఓటు వేసి పల్లెల్లో అభివృద్ధికి బాటలు వేద్దామన్నారు.ఈ కార్యక్రమం లో టి పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్, రావు డాక్టర్ పులి అనిల్ కుమార్, వేముల సాంబయ్య గౌడ్, మండల అధ్యక్షులు సిద్దన రమేష్ మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీలు కేతిడి వీరారెడ్డి, సాంబ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబొయిన రమేష్ యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్,మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బండి పద్మ, గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు కంది నారాయణ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్,ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు,మహిళ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూటి పావని రమేష్, మాజీ ఎంపీటీసీ రమ బాయ్ మైబు సింగ్ రాథోడ్, ధోనీ కమలమ్మ,బొంత శ్రీను, కుండే కుమార స్వామి, మార్కెట్ డైరెక్టర్ లు కోరె కుమారస్వామి, చీర అశోక్ ,మండల కమిటీ నాయకులు ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటిసిలు,మండల నాయకులు కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ

- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్



మహబూబాబాద్ నవంబర్30 మేజర్ న్యూస్ (సూర్య): అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. ఆదివారం 10వవార్డు శనిగపురం గ్రామంలో ఎస్డిఎఫ్ నిధులతో రూ,ఐదులతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సందర్భంగా మాట్లాడుతూ పల్లెల్లో మౌలిక సౌకర్యాల కల్పననే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ గారు అన్నారు. రాజకీయాలకు, పార్టీలకతీతంగా గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరచనున్నట్టు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ప్రజల భాగ స్వామ్యంతో ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో అంతర్గత రహదారులు ఏర్పాటు చేసి, పల్లెల ప్రగతికి బాటలు వేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో తాగు,సాగునీరు సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చేయనున్నట్టు హామీనిచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు ప్రక్రియ నిరంతరం అని ఎవరు అధైర్య పడవద్దు అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల సంకే ్షమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని,పేదలకు సన్న బియ్యం అందించి వారి కడుపు నింపుతు న్నామని,కొత్త రేషన్ కార్డులు సైతం అందిస్తామని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు భూక్య శ్రీనివాస్ నాయక్, పోతురాజు, హరి సింగ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తండావాసులు, పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సామాజిక సేవకుల ఓటరు చైతన్య కార్యక్రమం



లింగాలఘణపురం నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండల కేంద్రంలో స్వచ్ఛంద సామాజిక సేవకుల ఆధ్వర్యంలో లింగాలగణపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఓటరు చైతన్య కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని మనకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సమాజ శ్రేయస్సు కోరే నిస్వార్థ సేవకులకు ఓటు వేసి గెలిపించుకోవాలని మద్యానికి ధనానికి ప్రలోభాలకు ఆశించకుండా నిస్వార్థంగా ఓటరు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్వచ్ఛంద సామాజిక సేవకులు చెన్నూరు మల్లేశం,రాగల ఉపేందర్,బర్ల గిరిబాబు సిరిపురం, పొన్నాల కార్తీక్ పటేల్ గూడెం, ఎర్రగోకుల మధు బండ్లగూడెం, నెలుట్ల నరసింహులు, దార్న శ్రీదేవి కొత్తపల్లి, హలిమ కుందారం,తూటి దేవదానం జీడికల్, బోయిని రమేష్ , వంగ మురళి, ఎదునూరి నాగరాజు, పల్లపు కార్తీక్, ఉస్తపు అనిల్, మహేశ్వరం శ్రీనివాస్,సాగర్ శివరామకృష్ణ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 3న విద్యా వికాస్ ఉపకార వేతనాలు



హసన్ పర్తి, నవంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య). భారత్ వికాస్ పరిషత్ బివిపి ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 3న సింగిల్ పేరెంట్ పిల్లలకు ఉపకార వేతనాలు అందజేస్తున్నట్లు ఆ శాఖ అధ్యక్షుడు డాక్టర్ సుధీర్ కుమార్ తెలిపారు. ఆదివారం హంటర్ రోడ్ నంది హిల్స్ కాలనీలోని బీవీపీ కార్యాలయంలో బీవీపీ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ.. భారత్ వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ సౌజన్యంతో విద్యా వికాస్ స్కాలర్షిప్ 2025 పేరిట ఒక్కొక్కరికి ఐదువేల రూపాయల చొప్పున 15 మంది తండ్రి లేని విద్యార్థులకు నగదు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. బుధవారం హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హై స్కూల్లో జరిగే కార్యక్రమానికి విద్యార్థులు తమ పేరెంట్స్‌తో హాజరు కావలసిందిగా కోరారు. తోలుతా బీవీపీ కార్యదర్శి కే సత్యనారాయణ గత ఆరు నెలలుగా నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు. ఈకార్యక్రమంలో ఫైనాన్స్ కార్యదర్శి బి వెంకట్ రెడ్డి, బీవీపీ బాధ్యులు ఎం సంతోష్ రెడ్డి, జయపాల్ రెడ్డి, బి.ఎన్.రెడ్డి,వెంకట్ రమణ,ప్రవీణ్ కుమార్,సౌమ్యశ్రీ లక్ష్మణాచారి,రామారావు,వివేకానంద ప్రసాద్, ఎం దామోదర్,రత్న మంజుల, స్నిగ్ధ, ప్రొఫెసర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంక్షేమ సంఘం జనగామ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

- డిఫరెంట్లీ అబ్లెడ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్
- దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంక్షేమ సంఘం




జనగామ టౌన్ నవంబర్ 30మేజర్ న్యూస్ సూర్య : దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంక్షేమ సంఘం జనగామ జిల్లాశాఖ మొట్టమొదటి సమావేశం సీనియర్ ఉపాధ్యాయుడు అంబటి అంజయ అధ్యక్షతన ప్రాథమిక పాఠశాల జనగామ రైల్వేస్టేషన్ ఆవరణలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి హన్మకొండ, వరంగల్ జిల్లాల ఉమ్మడి అధ్యక్షులు జిల్లమహేందర్ రాష్ట్రకమిటీ సభ్యులు శ్రీమతి నర్సమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులమైన మనము ఆత్మస్థైర్యము, గుండె నిబ్బరము, ఐకమత్య భావము, ఆత్మగౌరవము తో పనిచేసి సకలాంగులకంటే మనము దేనిలో తక్కువ కాదని, అన్ని రంగాలలో ముందుండే విధంగా పనిచేయాలని కోరారు. మనము చేసే పనిలో నైపుణ్యముతో పనిచేసి అద్భుతమైన పరిణామాల కోసం కృషిచేయాలని కోరారు. జనగామ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంక్షేమసంఘం జనగామ జిల్లా శాఖగౌరవ సలహాదారులు శ్రీ అంబటి అంజయఅధ్యక్షులుసయ్యద్ మునవర్ పాషా కార్యనిర్వాహక అధ్యక్షులుఅనుముల కుమార్ ప్రధాన కార్యదర్శి శ్రీ కలిహక యాదగిరికోశాధికారి సుధాకర్ ప్రచార కార్యదర్శులు బుంగి కార్తీక్ బిట్ల వేణుకుమార్ఉపాధ్యక్షులు కృష్ణవేణి విజయపాల్ రెడ్డి యాదగిరికార్యదర్శులునర్సింహులు,శ్రీనివాస్,రాధిక,సరితకార్యవర్గ సభ్యులు కుమారస్వామి, శ్రీధర్, డిశేందర్, కనురాజ్ఎన్నికల పరిశీలకులుగా బిల్లమహేందర్, నర్సమ్మ వ్యవహరించారు.

# నారాయణపురం సర్పంచ్ అభ్యర్థిగా బానోతు స్వామి గెలుచుకొని రావాలి

- ఎమ్మెల్యే కోరం కనకయ్య



బయ్యారం నవంబరు మేజర్ న్యూస్ సూర్య. 30 నారాయణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బానోత్ స్వామి నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకోనట్లు తెలిపారు శనివారం మండల కేంద్రంలోని ఫంక్షనాల్లో రామచంద్రాపురం గ్రామం నుండి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీని వీడి సుమారు గా 60 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో బానోతు స్వామి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ నారాయణపురం అభివృద్ధి జరగాలంటే మంచి నాయకత్వ లక్షణా లున్న నాయకుడు కావాలని అలాంటి నాయకుడు బానోతు స్వామికి అన్యరాతలు ఉన్నట్లుగా పార్టీ గుర్తించిందని అతనిని కాంగ్రెస్ పార్టీ బలప రిచిన అభ్యర్థిగా తీర్మానించి పోటీలో నిలబెట్టడం జరుగుతుందని గ్రామస్తులు స్వామిని గెలిపించుకొని మీ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.


# నూతనంగా బాలాజీ చికెన్ సెంటర్ ప్రారంభం



నెల్లికుదురు నవంబర్ 30 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని రత్తిరాంతండాగ్రామ పంచాయతీ ఉసికచంద్రుతండాకు చెందినగుగులోతు జుమ్మిలాల్ రంగిదంపతులు నెల్లికుదురు క్రాస్ రోడ్డుసమీపంలో నూతనంగా ఆదివారం బాలాజీ చికెన్ సెంటర్ ను డిసిసి ఉపాధ్యక్షులు గోగులోతు బాలాజీ నాయక్ కోబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలఉపాధ్యక్షులుగుగులోతులక్ష్మణ్,గుగులోతు బిక్షపతి, కిషన్, దేవేందర్,బోజ్య,మస్కపురి రమేష్, ఎండి సిరాజ్,రాజు నాయక్ ఉన్నారు.

# ముల్కనూరులో సర్పంచ్ పీఠం కోసం హెూరాహెూరీ

## - జనరల్ రిజర్వేషన్‌తో కొత్త సమీకరణాలు
## - బీసీల దూకుడు ఓసీల ఆశలు పార్టీలలో పేచీలు



భీమదేవరపల్లి, నవంబర్ 30 (మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో తొలి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ శనివారంతో ముగిసింది. మండల వ్యాప్తంగా 25 గ్రామాల్లో మొత్తం 172 సర్పంచ్, 569 వార్డు సభ్యుల నామినేషన్లు దాఖలయ్యాయి. అయితే అంతటి ఆసక్తి రేపుతోన్న గ్రామం ముల్కనూర్ మేజర్ పంచాయతీ కావడం విశేషం. ఈసారి సర్పంచ్ స్థానం మొదటిసారిగా జనరల్ రిజర్వేషన్‌కు మారడంతో, గ్రామంలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. ఇప్పటి వరకూ అవకాశం రాలేదని భావించిన ఓసీ వర్గం మొదటిసారిగా బరిలోకి దూకగా, రాజకీయంగా బలంగా ఉన్న బీసీలు కూడా తమ శక్తి సామర్థ్యాన్ని పెట్టుబడిగా పెట్టి ముందుకు వస్తున్నారు. ఫలితంగా ఒక్క ముల్కనూరు గ్రామ పంచాయతీకి మాత్రమే 20 నామినేషన్లు రావడం, ఈ ఎన్నికలను మండల రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా నిలిపింది. జనరల్ సీటు అయినప్పటికీ, గ్రామంలో బీసీ వర్గ ప్రభావం గట్టిగా ఉండటంతో పోటీ కూడా వారివైపే ఎక్కువగా సాగుతుందన్నది స్థానికుల అభిప్రాయం. కొంతమంది ఓసీ అభ్యర్థులు "మా వంతు ఇప్పుడు వచ్చింది" అని నమ్మకంగా చెబుతుండగా బీసీలు మాత్రం "గ్రామ నాయకత్వం మా చేతిలోనే ఉంది" అంటూ తమ బలం చాటుకుంటున్నారు.

**అంతర్గత కలహాలు పీక్‌లోకి..!**

ముల్కనూరులో రాజకీయ వాతావరణం రోజురోజుకీ వేడెక్కుతోంది. ఓసీ నుంచి 2 మంది, బీసీ నుంచి 3 మంది, ఎస్సీ నుంచి 2 మంది మొత్తం 7 మంది ప్రధాన అభ్యర్థులు రంగంలో ఉండటంతో స్థానిక నాయకత్వానికి పెను తలనొప్పి అయింది. ఎన్ని సార్లు సమన్వయం చేయాలని ప్రయత్నించినా, ఎవరూ అడుగు వెనక్కు వేయకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చింది.

**రిజర్వేషన్ మార్పుతో కొత్త సమీకరణాలు**

సర్పంచ్ స్థానం ఓసీకి మారడంతో గ్రామీణ రాజకీయ గణాంకాలే మారిపోయాయి. ఓసీలకు వచ్చిన తొలి అవకాశం, బీసీల దూకుడు, ఎస్సీల సైతం బరిలోకి రావడం, ఇది మొత్తం ముల్కనూరులో హెూరాహెూరీ పోరుకు దారితీస్తోంది. గ్రామంలోని ప్రతి వర్గం తమ అభ్యర్థి గెలుపుపై నమ్మకం వ్యక్తం చేస్తుండటం, ఎన్నికల వేడి మరింత పెంచుతోంది.

**రోజుకో మలుపు వచ్చే అవకాశం**

పార్టీల అంతర్గత పరిస్థితులు, గ్రామస్థాయి శక్తి సమీకరణాలు, సమూహాల మధ్య పేచీలు ఇవన్నీ చూస్తుంటే ముల్కనూర్ సర్పంచ్ పోరు ఇంకా ఎన్నో మలుపులు తిరగనున్నట్లు నాయకులు అంచనా వేస్తున్నారు. ఓసీకి తొలి అవకాశం, బీసీల బలం, పార్టీలలో పేచీలు..అన్ని కలసి ముల్కనూర్ సర్పంచ్ చైర్‌ను ఈసారి మండలంలో అత్యంత హాట్‌సీట్‌గా మార్చాయి.




# గొర్రెల మందను ఢీ కొట్టిన ట్రాక్టర్





పాలకుర్తి నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) ట్రాక్టర్ అదుపు తప్పి గొర్రెల మందను ఢీ గొట్టిన సంఘటన పాలకుర్తి మండలం కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లో కి వెళ్తే పాలకుర్తి పట్టణ పెద్దమ్మ గుడి సమీపంలో పాలకుర్తి గ్రామానికి చెందిన ఆంగోతు రవి అతని భార్యతో కలిసి గొర్రెలను మేపుతుండగా ఒక్కసారిగా డస్ట్ లోడ్ తో వస్తున ట్రాక్టర్ అదుపు తప్పి గొర్రెల మంద మీదికి దూసుకెళ్లింది.ఈ ఘటనలో 5 గొర్రెలు చనిపోగా మరికొన్ని తీవ్రంగా గాయపడ్డాయి. స్వల్ప గాయాలతో బయటపడ్డ డ్రైవర్ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఘటన స్థలం కు చేరుకుని పోలీసులు బ్రేకులు సరిగా పనిచేయకపోవడం వలన ఈ ఘటన జరిగినట్టు గుర్తించారు.

# మెడ్ ప్లస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## - ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్



మహబూబాబాద్ నవంబర్ 30మేజర్ న్యూస్ (సూర్య) జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన మెడ్ ప్లస్ ఫార్మసి సెంటర్ ప్రజలు చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని నర్సంపేట రోడ్ గుగులోతు సునీత నూతనంగా ఏర్పాటుచేసిన మెడ్ ప్లస్ ఫార్మసి సెంటర్ ను డీసీసీ అధ్యక్షురాలు భూక్య ఉమామురళీ నాయక్, మాజీ డీసీసీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలు మెడ్ ప్లస్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. ప్రజలు మెడ్ ప్లస్ షాపును సందర్శించి అవసరమైన మందులను తీసుకోవాలని సూచించారు.మెడ్ ప్లస్ యజమానియానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ వార్డు కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు,మెడ్ ప్లేస్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సక్సెస్ ఫుల్ గా వైబ్రేంట్ నీట్ స్కాలర్షిప్ టెస్ట్





హన్మకొండ , నవంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య, వైబ్రేంట్ అకాడమీ లో ఆదివారం జరిగిన కోట రాజస్థాన్ వైబ్రేంట్ స్కాలర్షిప్ టెస్ట్ కీ మంచి ఆదరణ వచ్చింది. హన్మకొండ ట్రైసిటీ నుండి వచ్చిన పదవ తరగతి విద్యార్థులు ఈ టెస్ట్ లో పాల్గొన్నారు. వైబ్రేంట్ అకాడమీ డైరెక్టర్ సిహెచ్ రాజేందర్ రెడ్డీ మాట్లాడుతూ వివిధ స్కూల్స్ నుండి 1479 మంది విద్యార్థులు టెస్ట్ కీ అప్లై చేసుకున్నట్లు తెలిపారు. దీనిలో 868 స్టూడెంట్ ఎగ్జామ్స్ కు అటెండ్ అవడం చాలా సక్సెస్ భావిస్తున్నట్టు తెలిపారు. ఇందులో మెరిట్ బేసిస్ లో ట్యూషన్ ఫీ లో స్కాలర్షిప్ ఇవ్వడం జరుగుతుంది అని ఈ టెస్ట్ అటెండ్ అయిన విద్యార్థులకు ఐఐటి జేఈఈ మరియు నీట్ సంబంధించిన విషయాల పై అవగాహన కల్పించారు. కార్యక్రమం లో అకాడమీ అడ్మిన్ జి. రఘుపతి, అకాడమిక్ హెడ్ రామకృష్ణ, అకాడమిక్ కోఆర్డినేటర్ రామ్, ఏ జి ఎమ్ లు జి. రాజు, డి. రాజు, ఎం. నారాయణ సింగ్ తో పాటు మార్కెటింగ్ స్టాఫ్ పాల్గొన్నారు

# మొదలైన నామినేషన్ల స్వీకరణ

## - సర్పంచ్‌కు 10,వార్డులకు 2
## - పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో విజయ







దంతాలపల్లి,నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): రెండో విడత స్థానిక ఎన్నికలు జరిగే దంతాలపల్లి మండలంలోని గ్రామపంచాయతీలకు మొదటి రోజు తక్కువ నామినేషన్లు దాఖలయ్యాయి. మంగళవారం వరకు గడువు ఉండటం, ప్రధాన పార్టీల అభ్యర్థుల ఖరారు కాకపోవడంతో ఈ పరిస్థితి నెల కొన్నట్లు సమాచారం. ఈ మేరకు మండలంలో 18 సర్పంచ్,166 వార్డు స్థానాలకుగాను మొదటి రోజు సర్పంచ్ 10,వార్డులకు 2 నామినేషన్లు దాఖలు అయ్యాయని ఎంపీడీవో విజయ తెలిపారు. అత్యధికంగా రామానుజపురం గ్రామంలో సర్పంచ్ కు 5, దంతాలపల్లి 1,గున్నెపల్లి 1, బొడ్లాడ 1, నిదానపురం 1,వార్డు 1, బీరిశెట్టిగూడెం 1,వార్డు 1, నామినేషన్లు దాఖలైనట్లు తెలిపారు.

# స్థానిక సమరం ప్రారంభమైంది

- కాంగ్రెస్ వైఫల్యాలను గడపగడపకు తీసుకెళ్లాలి
- సర్పంచ్ స్థానానికి పోటీ చేసే అభ్యర్థుల జాబితా సేకరణ
- పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉండి సర్పంచ్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం
- బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, పల్లా సుందర్ రాంరెడ్డి



దేవరుప్పుల నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని పెద్దమడుర్ గ్రామంలో గులాబీ జెండా ఎగిరే విధంగా బీఆర్ఎస్ శ్రేణులు కష్టపడి పనిచేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, పల్లా సుందర్ రాం రెడ్డి లు అన్నారు. ఆదివారం స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పెద్దమడుర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకుల సమావేశంలో పాల్గొని సర్పంచ్ స్థానానికి పోటీ అభ్యర్థుల విజ్ఞప్తులను బీఆర్ఎస్ దేవరుప్పుల మండల కమిటీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమడుర్ సర్పంచ్ కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఏది ఏమైనప్పటికీ మనం అందరం కలిసికట్టుగా పనిచేసి మన అభ్యర్థుల గెలుపును దయాకర్ రావుకు కానుక ఇద్దామని అన్నారు. అధిష్టానం నిర్ణయం మేరకే పార్టీ శ్రేణులంతా కట్టుబడి ఉండాలని పార్టీ తరపున ఏ వ్యక్తిని బలపరిచిన గెలిపించుకునే బాధ్యత మనపై ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను గడప గడపకు తీసుకొని వెళ్లి ప్రచారం నిర్వహించాలని సూచించారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ, దయాకర్ రావు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసి అభివృద్ధిని తెలిపి అవగాహన కలిగించాలన్నారు. ఎర్రబెల్లి అభివృద్ధిని చూసి ప్రజలు మన పార్టీ అభ్యర్థిని గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేష్ అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు మండల ఉపాధ్యక్షులు నల్ల ఉమేష్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండారి రాములు, మాజీ ఎంపీటీసీ పానుగంటి గిరి, ఉప సర్పంచ్ మానుపాటి వెంకటేష్, గ్రామ ఇన్చార్జ్ తీగల సత్తయ్య మండల యూత్ అధ్యక్షుడు బానోతు నవీన్ నాయక్ యువజన నాయకుడు బోరెమ్ నరేందర్ రెడ్డి సంపత్ పానుగంటి కృష్ణ సీనియర్ నాయకులు పెద్దమడూర్ గ్రామ కార్యకర్తలు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# నేడు సమాచార భవన్ శాఖ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయండి

## - టిడబ్ల్యూజెఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షులు నీల నరేశ్ బాబు



జనగామ టౌన్ నవంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్న జర్నలిస్టులకు సంబంధించిన ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని కనీసం కొత్త అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితి లేదని జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య ఇప్పటివరకు ఊసే లేదని ఆరోగ్య భీమా పథకం ఆటకెక్కిందని చిన్న మధ్య తరహా పత్రికలు సంక్షోభంలో పడ్డాయని ఈ సమస్యల సాధన కోసం నేడు టిడబ్ల్యుజేఎఫ్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్, నూతనంగా ఏర్పడిన రాష్ట్ర కన్వీనింగ్ కమిటి రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య కోకన్వీనర్లు పులిపలుపుల ఆనందం, బండి విజయకుమార్, తన్నీరు శ్రీనివాస్, వల్లలా జగన్, బాపూరావు, ఆర్.వెంకటేశ్వర్లు ఏం.యాదగిరి జి. వెంకటేశ్వర్లు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలివచ్చి చలో సమాచార భవన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జనగామ జిల్లా (టిడబ్ల్యుజెఎఫ్) అధ్యక్షులు నీల నరేశ్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి జనగామ జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# గీత కార్మికుడిని పరామర్శించిన మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్



నల్లబెల్లి ,నవంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య, నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన గాదేగోని మల్లయ్య గౌడ్ ఆదివారం తాటి చెట్టు పై నుండి పడగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. నల్లబెల్లి గ్రామానికి చెందిన మల్లయ్య గౌడ్ తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడగా త్రీవంగా గాయపడడంతో చికిత్స నిమిత్తం గీత కార్మికులు, కుటుంబ సభ్యులు వరంగల్ లోని ఎం జి ఎం హాస్పిటల్ కు తరలించారు. ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న మల్లయ్య గౌడ్ ను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ మల్లయ్య గౌడ్ గాయపడిన విషయం స్టేట్ బీసీ కార్పొరేషన్, అబ్కారీ శాఖకు వివరాలు పంపించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే నిరుపేద గీత కార్మికుడైన మల్లయ్య గౌడ్ హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 25 వేలు, 5 లక్షలు ఎక్స్ గ్రేషియా అందించి ఆదుకోవాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మోకుదెబ్బ హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్, గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్ బొమ్మగాని శ్యామ్ కుమార్ గౌడ్, రాముల రమేష్, సుమన్ గౌడ్, గాదెగోని రమేష్ గౌడ్, విజేందర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపిటీసి వీరాస్వామి, రుద్రపాల్గొన్నారు.

# బయ్యారం కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

- కలసికట్టుగా పనిచేయండి
- ఎమ్మెల్యే కోరం కనకయ్య

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 30. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గ్రామపంచాయతీ రెండవ విడత ఎన్నికల నేపథ్యంలో బయ్యారం మండల సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి అధ్యక్షతన కమ్మ ఫంక్షన్ హాలులో ఆదివారం కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మండలంలోని కాంగ్రెస్ నాయకులు పాత కొత్త తేడా లేకుండా గ్రామపంచాయతీ ఎన్నికలలో కలిసికట్టుగా పని చేసి అన్ని సర్పంచ్ స్థానాలను గెలిపించుకొని క్లీన్ స్వీప్ చేయాలని,పంచాయతీ ప్రతినిధులుగా ఎన్నికై మీ ప్రాంతం అభివృద్ధి కోసం పనులు చేయించుకోవాలని సూచించారు.పంచాయతీ ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా ఉంటేనే మన సమస్యలను మనమే పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అనంతరం వివిధ పార్టీలకు సంబంధించిన ముఖ్య కార్య కర్తలు, నాయకులు ఎమ్మెల్యే చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. వారిలో బయ్యారం మాజీ సర్పంచ్ ఎల్లబోయిన కవిత,కృష్ణ దంపతులు, మండలంలోని నారాయణపురం పంచాయతీ పరిధిలోని రామచంద్రాపురం గ్రామం నుండి 50 కుటుంబాలు బానోతు స్వామి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.మండల కేంద్రానికి చెందిన బీసీ సంఘం నాయకులు వినయ్ ఉషారాణి దంపతులు, గురిమెల్ల గ్రామం నుండి మాజీ సర్పంచ్ వజ్జా సమ్మయ్య తదితరులు పార్టీ కండువా కప్పుకున్నా వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్ రెడ్డి, తిరుమల చంద్ర రెడ్డి,వెంకటపతి,వీరారెడ్డి శ్రీనివాసరెడ్డి,ఆగి రెడ్డి,నాగరాజు, పగడాల శ్రీనివాస్,చెరుకుపల్లి నర్సయ్య,వీరన్న,తదితరులు పాల్గొన్నారు.





# స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ గెలుపు ఖాయం

- బత్తిని కృష్ణవేణిఅనిల్
- సర్పంచ్ అభ్యర్థిగా బరిలోనిలిచిన కృష్ణవేణి



నెల్లికుదురు నవంబర్ 30 మేజర్ న్యూస్(సూర్య) స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో బి ఆర్ ఎస్ గెలుపు ఖాయమనిబిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బత్తినికృష్ణవేణిఅనిల్ అన్నారు. శనివారం మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగాకృష్ణవేణిఅనిల్ నామినేషన్ దాఖలు చేసారు. అనంతరం వారు మాట్లాడుతూగత పదేళ్ల పాలనలోబిఆర్ఎస్ అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టిందని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిఏడాది గడిచినఎటువంటి అభివృద్ధి చేపట్టలేదని అన్నారు.ఒకసారి అవకాశం కల్పిస్తే గ్రామ అభివృద్ధిని చేసి చూపిస్తామని అన్నారు.

# బీసీ హక్కుల కోసం ప్రశ్నిస్తే అరెస్టులేనా?



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి నవంబర్ 30 మేజర్ న్యూస్): కొమురవెల్లి మల్లన్న దేవాలయం సంబంధిత విషయాలపై ఈఓ కార్యాలయానికి వినతిపత్రం సమర్పించేందుకు సిద్ధమైన బీసీ జేఏసీ నాయకులను అర్ధరాత్రి వేళ పోలీసులు అరెస్టు చేయడం తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. ఈ ఘటనపై బీసీ జేఏసీ వర్కింగ్ కమిటీ కన్వీనర్ జాయ మల్లేష్ ప్రభుత్వం మరియు పోలీసుల వైఖరిని తీవ్రంగా విమర్శించారు."బీసీ హక్కుల కోసం ప్రశ్నిస్తే అరెస్టులేనా? ప్రజాస్వామ్యాన్ని బంధించే ప్రయత్నం చేసినా బీసీల గొంతును మూయలేరు" అని మల్లేష్ మండిపడ్డారు. కొమురవెల్లి మల్లన్న సన్నిధిలో జరుగుతున్న అన్యాయాలపై శాంతియుతంగా వినతిపత్రం ఇవ్వడానికి వచ్చిన నాయకులను అడ్డుకోవడం వెనుక ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా పనిచేస్తోందని ఆయన ఆరోపించారు."మా నాయకులను అరెస్టు చేస్తే ఉద్యమం ఆగిపోతుందనుకోవడం ప్రభుత్వం చేసిన పెద్ద పొరపాటు. బీసీల స్వరాన్ని అణిచే ప్రయత్నం ఎంత చేసినా అది తిరిగి వారి దెబ్బకే కారణమవుతుంది" అని మల్లేష్ హెచ్చరించారు.కొమురవెల్లి దేవాలయం బీసీ వర్గాల ఆరాధ్యస్థలం అని, అక్కడ పరిపాలనలో పారదర్శకత కోసం అడిగిన ప్రశ్నలకు బదులుగా అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరచడమేనని ఆయన అన్నారు. అరెస్టయిన బీసీ జేఏసీ నాయకులను వెంటనే విడుదల చేయాలని, కేసులు ఉపసంహరించుకోవాలని మల్లేష్ డిమాండ్ చేశారు. లేకపోతే బహుళ స్థాయిలో బీసీ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతాయని స్పష్టం చేశారు. ఈ అక్రమ అరెస్టులైన బీసీ జేఏసీ నాయకులు చదరపల్లి శేఖర్, పాశం శ్రీశైలం, సింగర్ ప్రశాంత్ యాదవ్, కూలిపాక నరసింహులు, సేవెల్లి మధు, తదితరులు ఉన్నారు

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన
# ఎంపిడిఓ దీపిక,తహశీల్దార్ నాగరాజు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 30.మండలంలో కొత్తపేట,బయ్యారం గ్రామ పంచాయతీలలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రెండవ విడత ఎన్నికలలో బాగంగా నామినేషన్ స్వీకరణ సందర్బంగా మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో జరుగుతున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను మండల ఎంపిడిఓ దీపిక,తహశీల్దార్ నాగరాజు,ఎస్ఐ తిరుపతితో కలిసి ఎంపీడీవో ఆఫీస్ లో నామినేషన్ ప్రక్రియను ఆదివారం పరిశీలించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను సజావుగా చేపట్టాలని అధికారులకు సూచించారు.వారి వెంట ఆర్ఐ సందీప్,పంచాయతీ సెక్రటరీలు ఎండి. అలీ,శ్రీధర్ ఇతర సిబ్బంది ఉన్నారు. మొదటిరోజు మండలంలో నామినేషన్ల స్వీకరణ. బయ్యారం పంచాయతీ నుండి సర్పంచ్ ఒకటి, 1,4,13 వార్డులకు ఒక్కొక్క నామినేషన్,గౌరారం పంచాయతీ నుండి నాలుగవ వార్డుకు ఒక నామినేషన్,ఇర్సులాపురం పంచాయతీ పరిధిలో 6,10 వార్డులకు ఒక్కొక్క నామినేషన్, జగత్రావుపేట పంచాయతీ పరిధిలో వార్డులు 1,4 లకు ఒక్కొక్క నామినేషన్, సర్పంచ్ కి రెండు నామినేషన్లు, కొత్తపేట పంచాయతీలో1వ, వార్డుకు ఒక నామినేషన్, రామచంద్రపురం లో 4 వార్డుకు ఒక నామినేషన్, మిరియాల పెంట పంచాయతీ పరిధిలో 8 వార్డులకు ఒక్కొక్క నామినేషన్, సర్పంచ్ కు ఒక నామినేషన్, బాలాజీ పేట సర్పంచ్ కి ఒక నామినేషన్ వెంకట్రాంపురం పంచాయతీ, సర్పంచ్ కి ఒకటి, ఐదో వార్డ్ కి, ఒక నామినేషన్ సింగారం పంచాయతీకి సర్పంచ్ కి నాలుగు వార్డు మెంబర్లు 1,2,3,4,5,6,8 కి ఏడు నామినేషన్లు, 29 జీపిలలో పది సర్పంచులకు,252 వార్డులకు 26 నామినేషన్లు సంబంధిత ఆర్ఓ లు నామినేషన్ స్వీకరించినట్లు ఎంపీడీవో దీపిక తెలిపారు.



## నామినేషన్ సమయంలో అవకతవకలు చేస్తే కఠిన చర్యలు తప్పవు
### – ఏసీపీ పండరి చేతన్





తరిగొప్పుల ,నవంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్పంచ్ ఎన్నికలకు నామినేషన్ వేసే సమయంలో ఎవరైనా అవకతవకలు చేస్తే కఠిన చర్యలు తప్పవని జనగామ ఏసీపి పండరీ చేతన్ అన్నారు. ఆదివారం మండలంలోని క్లస్టర్ల పరిధిలో నామినేషన్ ప్రారంభం కాగా మండలంలోని నర్సాపూర్ గ్రామంలో ఎన్నికల కార్యాలయాన్ని తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నామినేషన్ వేసే సమయంలో గుంపులు గుంపులుగా కాకుండా ప్రభుత్వ నిబంధన మేరకు సజావుగా వెళ్లి నామినేషన్ పత్రాలు సమర్పించి రావాలని అక్కడ ఏమైనా అల్లర్లుగానే గొడవలుగా సృష్టిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారు తెలిపారు అలాంటి వారి పైన శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు కార్యక్రమంలో సీఐ అబ్బయ్య ఎస్సై శ్రీదేవి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

## నారాయణపురం సర్పంచ్ అభ్యర్థిగా బానోతు స్వామి గెలిపించుకొని రావాలి
### – ఎమ్మెల్యే కోరం కనకయ్య



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 30. నారాయణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బానోత్ స్వామి ని గెలిపించుకొని రావాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని కమ్మ ఫంక్షన్ హాలులో రామచంద్రాపురం గ్రామం నుండి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీని వీడి సుమారు 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో బానోతు స్వామి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణపురం అభివృద్ధి జరగాలంటే మంచి నాయకత్వ లక్షణాలున్న నాయకుడు బానోతు స్వామిని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా తీర్మానించి పోటీలో నిలబెట్టడం జరిగిందని గ్రామస్తులు స్వామిని గెలిపించుకొని మీ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## కేజికేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా గౌని వెంకన్న గౌడ్ నియామకం



మహబూబాబాద్ నవంబర్ 30మేజర్ న్యూస్ (సూర్య): కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జిల్లా కేంద్రానికి చెందిన గౌని వెంకన్న గౌడ్ నియామకమయ్యారు.శనివారం కల్లుగీత కార్మిక సంఘం కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం సూర్యపేట జిల్లాలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లు గీత కార్మిక సంఘం నాలుగోసారి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా ఎన్నుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, తనపై నమ్మకంతో ఎన్నికచేసిన రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా కమిటీ కి కృతజ్ఞతలు తెలిపారు.